

బెల్లి లలిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యాదవ మహాసభ నాయకులు

## బెల్లి లలితకు ఘన నివాళి

మంచాల, ఏప్రిల్ 29: తెలంగాణ ఉద్యమ పాటల గాయని బెల్లి లలిత జయంతిని పురస్కరించుకొని మంగళవారం యాదవ మహాసభ ఆధ్వర్యంలో మంచాల మండలం కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని తన భుజానికి ఎత్తుకొని ఆంధ్ర ఆదిపత్యాన్ని ఎదురించిన ఉద్యమనేత బెల్లి లలిత అన్నారు. కార్యక్రమంలో గజ్జి ఐలయ్య, వెంకటేశ్, యాదయ్య, రాజేశ్, ఐలేశ్‌యాదవ్, ప్రశాంత్‌యాదవ్, సత్యం, శివ, మధు, చరణ్ పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్యకు ఉపాధి కల్పన



యూనిఫాం క్లాత్‌ను అందజేస్తున్న ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి

కేశంపేట, ఏప్రిల్ 29: కేశంపేట మండల మహిళా సమాఖ్యకు మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన యూనిఫాం క్లాత్‌ను ఎంపీడీవో రవిచంద్రకుమార్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. 2026-2027 విద్యా సంవత్సరానికి మండలంలోని 41ప్రభుత్వ పాఠశాలల్లోని బాలురు 1204, బాలికలు 1463 మొత్తం 2667మంది విద్యార్థులకు చెందిన యూనిఫాం క్లాత్ వచ్చిందని, మహిళా సమాఖ్య ద్వారా విద్యార్థుల యూనిఫాంను కుట్టడం జరుగుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లోని మహిళా సంఘాలకు క్లాత్‌ను అందజేసి కుట్టించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం భగవంతు, సీసీ రామచంద్రయ్య, మహిళా సంఘాల సభ్యులు కల్పన, కవిత, చైతన్య, మాధవి, వీవోఏ అనిత పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 29 : చేవెళ్ల మున్సిపల్ పరిధి మల్కాపూర్ వార్డులో మంగళవారం రూ.10 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మన్ పెంటయ్యగౌడ్, చేవెళ్ల, ముడిమ్యాల్ పీఏసీఎస్ ఛైర్మన్లు వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ రాములు, మాజీ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నాయకులు బల్వంత్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, యాదిరెడ్డి, కరుణాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, మధుసూదన్‌గుప్తా, మధుసూదన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, రవీందర్, పెద్దర వీందర్, మల్లారెడ్డి, మాణిక్యరెడ్డి, శివరాజ్, విఠల్, వెంకట్‌రెడ్డి, సయ్యద్‌ఫరూక్, మోసిన్, షరీఫ్ పాల్గొన్నారు.

## మేడే పోస్టర్ ఆవిష్కరణ



కేశంపేట, ఏప్రిల్ 29: మండల కేంద్రంలో మేడే ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రామచంద్రయ్య పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తల బానిసలుగా వ్యవహరించేలా ఉన్న చట్టాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసే చట్టాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికులంతా ఏకమై తమ హక్కులకోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో పాండురంగారెడ్డి, ఎం.బాలయ్య, టి.రామచంద్రయ్య, కృష్ణయ్య, రవి పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో..**

షాద్‌నగర్ టౌన్, ఏప్రిల్ 29: షాద్‌నగర్ పట్టణంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎన్‌రాజు ఆధ్వర్యంలో మేడే గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్.రాజు మాట్లాడుతూ.. 8గంటల పని విధానంకోసం జరిగిన పోరాటంలో కార్మికులు ప్రాణాలు అర్పించారని, వారి విజయానికి సంకేతంగా మేడేనే జరుపుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనునాయక్, యాదయ్య, రాజు, జంగయ్య, అంజమ్మ, శంకరయ్య, కుమార్, శివ, చెన్నకేశవులు, కమలమ్మ, మమత, వెంకటయ్య పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో పోస్టర్‌ను విడుదల చేస్తున్న సీఐటీయూ నేతలు

# పడకేసిన పారిశుధ్యం



నానక్‌నగర్‌లో పారుతున్న మురుగునీరు

### ఇండ్ల మధ్య ఏరులై పారుతున్న మురుగునీరు
### పట్టించుకోని ప్రత్యేకాధికారులు
### సమస్యను పరిష్కరించాలని స్థానికుల వేడుకోలు

యాచారం, ఏప్రిల్ 29: మండలంలోని నానక్‌నగర్ గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. అధికారుల నిర్లక్ష్యంతో మురుగుకాల్వలు ఇండ్ల మధ్య నుంచి పొంగిపొర్లుతూ ఏరులై పారుతున్నది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు నిండి సీసీ రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తున్నది. దీంతో ముక్కుపుటలదిరేలా దుర్గంధం వెదజల్లుతున్నది. ఇండ్ల మధ్యనే మురుగుకంపు కొడుతుండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవటంతోనే మురుగునీరు పొంగిపొర్లుతున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దుర్వాసన వెదజల్లుతుందని సమస్యను వెంటనే పరిష్కరించాలని వేడుకుంటున్నారు. మురుగుకాల్వలు శుభ్రం చేసి, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ పెద్దయ్య కోరుతున్నాడు.



హౌసింగ్ బోర్డు కాలనీలో ఇండ్ల మధ్య నిలిచిన మురుగునీరు

# దుర్వాసన భరించలేం..

చేవెళ్లటౌన్, ఏప్రిల్ 29: చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీ నుంచి చేవెళ్ల టు మల్కాపూర్ రోడ్డు, వేంకటేశ్వర స్వామి దేవాలయం వెళ్లే కమాన్ వద్ద ఉన్న సీసీ రోడ్డుపైన కూడా డ్రైనేజీ ఏరులై పారుతుంది. దీంతో కాలనీవాసులు దుర్వాసన భరించలేక ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాల్ అధికారులు స్పందించి, ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.



## భూ బాధితులకు న్యాయం చేయాలి

చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 29 : శంకర్‌పల్లి మండలం కొండకల్, వెలిమెల తండా పరిధిలోని లంబాడ గిరిజన ప్రజలు తమ 80 ఎకరాల బిదాఖల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 109వ రోజుకు చేరాయి. దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. అధికారులు, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ దీక్షలో పి.కవిత, లక్ష్మణ్, గోపి, సోనిబాయి, తులసి, శంకరమ్మ, మాణెమ్మ, రవి, శంకర్, బాబు, బీఆర్‌ఎస్ నాయకుడు రాజు, గిరిజనులు పాల్గొన్నారు.

## కనీస వసతులు కల్పించండి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్

ఆమనగల్లు, ఏప్రిల్ 29: ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులో కనీస వసతులు కల్పించాలని ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ మంగళవారం మున్సిపల్ కమిషనర్ శంకర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో మార్కెట్ యార్డుకు నిత్యం రైతులు ధాన్యం అమ్మకాలకు వస్తుంటారని, ఎండల తీవ్రత నేపథ్యంలో కనీస నీటి వసతి కల్పించాలన్నారు. అదే విధంగా మార్కెట్ యార్డులో విద్యుత్ స్తంభాలకు లైట్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు

మొయినాబాద్, ఏప్రిల్ 29 : పశువులకు రోగాలు రాకుండా రోగనిరోధక శక్తి పెంచడానికి టీకాలు చాలా అవసరమని మండల పశువైద్యాధికారి అహ్మద్ అన్నారు. మంగళవారం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ముర్తూజాగూడలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధకశక్తి టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా టీకాలు పశువులకు తప్పనిసరిగా ఇప్పించాలని తెలిపారు. పశువైద్య సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కుమార్,బీమ్, ఘోరేమియా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు కేటాయించాలి



లబ్ధిదారులతో కలిసి మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి

కందుకూరు, ఏప్రిల్ 29. లబ్ధిదారులకు ఇండ్లస్థలాలు కేటాయించే వరకు ఉద్యమం కొనసాగుతుందని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాల రాజ్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం ఇండ్ల స్థలాల లబ్ధిదారులతో కలిసి 788 సర్వే నంబర్లు, ప్లాట్ల స్థలాల వద్ద చదును చేసి అక్కడే ఉన్న లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు చూపించే వరకు పోరాటం ఆగదని తెలిపారు. రెవెన్యూ అధికారులు పట్టాలని ఇచ్చి ప్లాట్లను చూపించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని , ఎన్నిమార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనంలేదన్నారు. గత్యంతరం లేక తామే స్వయంగా వచ్చి చదును చేసుకున్నట్లు వివరించారు. తక్షణమే అధికారులు స్పందించి ఇండ్ల స్థలాలు చూపించాలని, లేనిపక్షంలో లబ్ధిదారులు స్వయంగా ఇల్లు కట్టుకుంటారని చెప్పారు. కార్యక్రమంలో మంచం ఇందిర, అన్వర్, భాష, అంజయ్య, జంగమ్మ, యాదమ్మ, అలివేలు, శంకరమ్మ ,శ్రీను, నరసింహ పాల్గొన్నారు.

## వరద ముంపు లేకుండా పూడికతీత పనులు



మన్సూరాబాద్, ఏప్రిల్ 29: మ్యాన్‌హోల్, ఓపెన్ నాలాలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగింపజేసి వరద నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ సెంట్రల్ బ్యాంక్ కాలనీలో ఓపెన్ నాలాలు, మ్యాన్‌హోల్‌లలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగింపు పనులను మంగళవారం ఆయన పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ..రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా నాలాల పూడికతీత పనులను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారాం, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణానికి నోటీసులు



జేపీ దర్గా రోడ్డుకు వెళ్లే రోడ్డులో రోడ్డుపై అక్రమంగా నిర్మిస్తున్న వాణిజ్య సముదాయం

కొత్తూరు, ఏప్రిల్ 29: ఆర్‌అండ్‌బీ రోడ్డును ఆనుకొని అక్రమంగా నిర్మిస్తున్న ఓ వాణిజ్య సముదాయానికి అధికారులు నోటీసులు అందజేశారు. వివరాల్లోకి వెళితే కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు నుంచి జేపీ దర్గాకు వెళ్లే ఆర్ అండ్ బీ రహదారిపై వెలిసిన ఒక నిర్మాణానికి ఏ విధమైన అనుమతులు తీసుకోకుండా వాణిజ్య సముదాయం పనులు చేపట్టారు. దీంతో ఇన్ముల్‌నర్వ సెక్రెటరీ నర్సింహ వాణిజ్య సముదాయం నిర్మిస్తున్న యజమానికి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా భవనం నిర్మిస్తున్నాడని చెప్పారు. భవన నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించామని చెప్పారు. అనుతులు తీసుకొని నిర్మించాలని, లేకపోతే నిర్మాణాన్ని కూల్చివేస్తామని చెప్పారు.



మీడియాతో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేతలు


# కేసీఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటు

కొందుర్గు, ఏప్రిల్ 29: కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నేతలకు లేదని బీఆర్‌ఎస్ చౌదరిగూడ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు అర్థంపర్థంలేని మాటలు తమ పరిధిదాటి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతుందని, కేసీఆర్, బీఆర్‌ఎస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ నేతలు కేసీఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని పాలనపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో రాములు, బాబురావు, సత్యప్రమోద్, మాణయ్య, గణేష్, నర్సింహులు, ఇస్మాయిల్, సురేశ్, రాజు, మల్లేశ్, శివరాజు, రామ్‌చరణ్, సద్దాం, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

మొయినాబాద్, ఏప్రిల్ 29 : భర్త వాకింగ్‌కు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చే లోపు భార్య ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని గుల్షన్ కాలనీలో ఇంద్రాపతి సత్యనారాయణ, అరుంధతి నివాసం ఉంటున్నారు. కాగా మంగళవారం ఉదయం సత్యనారాయణ వాకింగ్ వెళ్లి ఇంటికి వచ్చే సరికి భార్య కనిపించకపోవడంతో తన భార్య కోసం చుట్టు పక్కల వెతికాడు. ఆమె ఆచూకీ కనిపించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఆమెకు కొంతకాలంగా ఆరోగ్యం బాగా లేకపోవడంతో పాటు కుటుంబ సమస్యల వలన తీవ్ర మనస్తాపానికి చెందిందని, దాని వలనే చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి పోయిందని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

### కేశంపేటలో వాచ్‌మెన్ మిస్సింగ్



బసంత్ బెహరా (ఫైల్)

కేశంపేట, ఏప్రిల్ 29: వెంకటేశ్వర హైచరీస్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన కేశంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మంగళవారం సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బసంత్ బెహరా(47) జీవనోపాధికోసం రెండేళ్ల క్రితం వలస వచ్చి కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట సమీపంలోని వెంకటేశ్వర హైచరీస్‌లో వాచ్‌మెన్‌గా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురైన బసంత్ బెహరా ఈ నెల 28న షాద్‌నగర్ దవాఖానకు వెళ్లి చూపించుకొని వస్తానని తోటి వాచ్‌మెన్‌కు చెప్పి వెళ్లాడని, అతను తిరిగి రాక పోగా ఫోన్‌చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుందన్నారు. బసంత్ బెహరా స్నేహితుడు తోటి వాచ్‌మెన్ పిటీశ్ బెహరా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## కమిషనర్‌కు శుభాకాంక్షలు

ఎల్బీనగర్, ఏప్రిల్ 29:నూతనంగా జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ వీ కర్ణన్, ఐఏఎస్‌ని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ సీహెచ్.కృష్ణ, రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ ప్రెసిడెంట్ మంద రవి, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు, సెక్రటరీ మురళి, హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ బలరాం, సూపరింటెండెంట్ మహేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలు ఖండించాలి

సైదాబాద్, ఏప్రిల్ 29: పహల్గాంలో ఉగ్రవాద దాడికి నిరసనగా సైదాబాద్ బ్యాంక్ కాలనీల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఉగ్రదాడిలో చనిపోయిన వారికి నివాళులర్పిస్తూ, బాధితులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల హ రిగౌడ్, ఎస్బిహెచ్ గడ్డి అన్నారం కాలనీ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి రమేశ్, సహాయ కార్యదర్శి ఆనంద్, ఎస్బిహెచ్ పంచ కాలనీ సభ్యులు రావికంటి శ్రీనివాస్, సూదం రవి, వివేకానంద కేంద్రం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అనాజ్‌పూర్ వేములకత్వను సర్వే చేస్తున్న ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ సర్వేయర్ జ్యోతి

## కబ్జా నుంచి చెరువులను కాపాడాలి

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 29 : అనాజ్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మసాగర్, వేములకత్వను ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయడాన్ని వ్యతిరేకిస్తూ సీపీఎం ఇచ్చిన ఫిర్యాదుతో ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ కార్యాలయం నుంచి సర్వేయర్ మంగళవారం ఈ వేములకత్వ పరిధిలో ఉండే భూముల్లో పూడ్చివేసిన మట్టిని తీసి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్లను గుర్తించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఏర్పుల నర్సింహ మాట్లాడుతూ ఇందిరమ్మసాగర్, వేములకత్వ డ్యామ్‌ల ద్వారా అనాజ్‌పూర్ కింద భాగంలో ఉన్న దాదాపు 500 ఎకరాల సాగుభూములు పంటలు పండుతాయన్నారు. ఈ చెరువులు పూడ్చివేస్తే పంటలు, పశువులు, మత్స్యకారులకు ఇబ్బందిగా మారుతుందన్నారు. సర్వే, ఇరిగేషన్‌అధికారులు చెరువు కత్వను రక్షించాలన్నారు. వారి వెంట ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది, నాయకులు రాములు, జంగయ్య, రవికుమార్, మహేష్, ముత్యాలు, రవీందర్ ఉన్నారు.


## వేసవిలో నీటి ఎద్దడి రానివ్వొద్దు



బోరును పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

యాచారం, ఏప్రిల్ 29: వేసవిలో గ్రామాల్లో తాగునీరు ఎద్దడి లేకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలోని తాటిపర్తి, మేడిపల్లిలో మంగళవారం పర్యటించారు. తాటిపర్తి గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని ఆయన పరిశీలించారు. తాగునీటి సమస్యపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మాట్లాడారు. నీరుండి నిరుపయోగంగా ఉన్న బోరుబావులను పరిశీలించారు. వాటికి మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. మిషన్ భగీరథ నీటిని సరిపడా అందించేందుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. తప్పని పరిస్థితుల్లో అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని నిత్యం సరఫారా చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. అనంతరం మేడిపల్లి గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. నర్సరీ నిర్వాహణపై అధికారులు, నిర్వాహకులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నర్సరీ మొక్కలకు తగిన నీరు అందించి మొక్కలను సంరక్షించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ రాజు, ఏఈ సుభాశ్, ఏఈ కార్తిక్ తదితరులున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కేశంపేట, ఏప్రిల్ 29: మండల పరిధిలోని వేముల్‌నర్వ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. గ్రామంలోని మదర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన శిబిరంలో ముచ్చింతల్ జిమ్స్ దవాఖాన వైద్యులు రోగులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 128మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. 12మందికి శస్త్రచికిత్స అవసరమవగా చిన్నజీయర్ స్వామి దవాఖానకు తరలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వైద్యులు రఘురాం, మృదుల, సల్మాన్, నాయుడు, సురేశ్‌గౌడ్, కార్యదర్శి లక్ష్మీప్రసన్న, యువకులు మల్లేశ్, మనోహర్, ఆనంద్, నాని, రాఘవేందర్, శ్రీకాంత్, కృష్ణ, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలి



పంజాగూడ అంగన్‌డీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్న నాయకులు,టీచర్లు

కందుకూరు, ఏప్రిల్ 29: చిన్నపిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని మండల పరిధిలోని ఆకుల మైలారం మాజీ సర్పంచ్ గౌరిగే కలమ్మ రాజు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలోని పంజగూడ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. ఐదేండ్లలోపు ఉన్న పిల్లల్ని అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్యుత్‌తోపాటు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే దీటుగా ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలు పని చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కరుణ సురేశ్, అంగన్‌వాడీ టీచర్ పుష్పలత, వనజ, లక్ష్మి,జ్యోతి, గర్భిణి మహిళలు, కిశోర బాలికలు విద్యార్థులు పాల్గొన్నారు.